www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
18 నవంబర్ 2023

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



4లో

భగత్ సింగ్ నగర్ బస్తీ దవాఖానాలో వైద్యులు లేక ఖాళీగా ఉన్న సీటు



అభివృద్ధి చేసే నాయకుడిని

## నమ్మండి ఆశీర్వదించండి

అసత్య ప్రచారాలను నమ్మకండి

కారు గుర్తుకే ఓటేసి అభివృద్ధి పనులకు చేసే ఎమ్మెల్యే నే ఎన్నుకోండి

ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజారిటీతో అసెంబ్లీకి పంపండి

కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

3



## హోరెత్తుతున్న నీలం మధు ప్రచారం

పటాన్ చెరులో బీఎస్పీకు పెరుగుతున్న బలం

3



## ఇంటింటికి ప్రచారంలో దూసుకుపోతున్న బండి లకుమాదేవి

కూకట్ పల్లి లో భర్త గెలుపుకోసం ఆరాటం

3

# కాట సుధా ప్రచారానికి ప్రజలు ఫిదా

### పటాన్ చెరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

### మా ఆయనను ఆశీర్వదించండి.. అవకాశమివ్వండి

### కాట శ్రీనివాస్ గౌడ్ సతీమణి కాట సుధా

**పటాన్ చెరు-విశాలభారతి**

పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ సతీమణి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం పటాన్ చెరు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. కాట సుధా తన భర్త గెలుపు కోసం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా పటాన్ చెరు పట్టణంలోని జేపీ కాలనీ, అంబేద్కర్ కాలనీలలో పటాన్ చెరు టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలను



వివరిస్తూ తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ను గెలిపించాలని కోరారు. ఆశీర్వదించి గెలిపిస్తే అండగా ఉంటామని, ప్రజల మిగతా 2లో



అన్ని వర్గాలకు సమన్యాయం చేసేలా

## కాంగ్రెస్ మేనిఫెస్టో

### కాంగ్రెస్ పార్టీ తోనే మైనారిటీలు న్యాయమని డాక్టర్ కోటా నీలిమ స్పష్టం

**సనత్ నగర్, విశాలభారతి:**

కాంగ్రెస్ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగనుందని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ స్పష్టం చేశారు. అమీర్పేట్ డివిజన్లోని బుద్ధ నగర్ అంకమ్మ బస్తి, సిక్ వాడి తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ... మేనిఫెస్టో విడుదలతో ప్రజలకు తమపై పూర్తి నమ్మకం ఏర్పడిందని అన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ తేదీలతో సహా ప్రకటించామని ఆ దమ్ము ఇవే పార్టీలకు లేదని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా మేనిఫెస్టోలో రూపొందించడం, సమ సమాజ నిర్మాణం కోసం ఉపయోగ పడుతుందని స్పష్టం చేశారు. బికే గూడ మసీదు వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

మిగతా 2లో



## ఫామ్ హౌస్ సీఎం కావాలా? ప్రజల మధ్య ఉండే సీఎం కావాలి?

### కంటోన్మెంట్ పై సీఎం కెసిఆర్ ది సవతి తల్లి ప్రేమ

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన సరిత

**కంటోన్మెంట్, విశాలభారతి:**

కంటోన్మెంట్ నియోజకవర్గం పై సీఎం కెసిఆర్ సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్ర కిషన్ రెడ్డి ఆరోపించారు. ఫామ్ హౌస్ సీఎం కావాలా, ప్రజల్లో ఉండే సీఎం కావాలా ఒకసారి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గం ఆరో వార్డులో బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్ తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. మిగతా 2లో

### అన్ని వర్గాలకు సమన్యాయం చేసేలా

# కాంగ్రెస్ మేనిఫెస్టో

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీతోనే ఉంటామని స్పష్టమైన ప్రకటన చేయడం సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే వారి సంక్షేమం కోసం కట్టుబడి ఉందని వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో స్థానిక నేతలు,కార్యకర్తలు,మైనారిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్ సీఎం కావాలా? ప్రజల మధ్య ఉండే సీఎం కావాలి?



మొదటిపేజీ తరువాయి

మోసాలు చేస్తూ ప్రాజెక్టుల నిర్మాణం చేసిన కేసీఆర్ కోట్ల రూపాయలు కొల్ల గొట్టారని ఆరోపించారు. కంటోన్మెంట్ నియోజకవర్గము నుండి పన్నుల రూపంలో ఆదాయాన్ని తీసుకుంటున్న ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిని మరిచిందని ఎదవ చేశారు. డబల్ బెడ్ రూమ్ లు ఇస్తా అని చెప్పేసి పేదలను మోసం చేసి, పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వ లేదని స్పష్టం చేశారు. స్థానిక రామన్న కుంటను బాగు చేస్తామని ఎళ్లు గడిచినా కూడా అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి నియోజకవర్గంలో నెలకొందన్నారు. కోట్ల రూపాయలతో ప్రగతి భవన నిర్మిం చుకున్న కేసీఆర్ 2 బిహెచ్కె నిర్మాణంలో మాత్రం అలసత్వం వహించి పేదలను మోసం చేశారు. తన పిల్లలకు రాజకీయ పదవులు కట్టబెట్టిన కెసిఆర్,పేద ప్రజలు ఉపాధి ఉద్యోగులు కల్పించడంలో చిత్త శుద్ధి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుందని బిజెపి వస్తే బీసీ నీ సీఎం చేస్తా అని ఈ సందర్భం గా కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కెసిఆర్ ను ఫార్మ్ హౌస్ కి పరిమితం చేయాలంటే బిజెపిని అధికారంలోకి తీసుకురావా లని ప్రజలకు సూచించారు. కిషన్ రెడ్డి సమక్షంలో స్థానిక మహిళా నాయకురా లు సరిత టిఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీ కండువను కప్పుకుంది. పార్టీ కోసం పని చేసిన తనకు అన్యాయం చేశారని ఈ సందర్భంగా ఆరోపించారు. బిజెపి అభ్య ర్థి ఎమ్మెల్యే అయ్యేందుకు తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా వివరించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియ లు అధికార లాంఛనాలతో నిర్వహించలే దు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం, తన కూతురు లాస్య నందితకు టికెట్ కేటాయించి చేతులు దులుపుకుందని బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్ ఆరోపించారు. కార్పొరేటర్ గా ప్రజలకు సేవ చేయండి అభ్యర్థికి టి ఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వదాన్ని ఆయన తప్పు పట్టారు. సాయన్న సానిభూతి ఎన్నికల్లో పనిచేస్తుందని లాస్యకు టికెట్ ఇచ్చారని విమర్శించారు. ప్రజల మధ్య నిత్యము నిలిచే అభ్యర్థికి టికెట్ రావడం సంతోషంగా ఉందని బోర్డు మాజీ ఉపా ధ్యక్షులు నర్మదా మల్లికార్జున్ స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మధ్య ఉండే అభ్యర్థిని ఎందుకంటే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా వివరించారు మీ కష్టాలలో పాలుపంచుకునే నాయకుడు శ్రీ గణేష్ అని, కేంద్రంలో బిజెపి అధికారంలో కం టోన్మెంట్ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంది కావలసిన నిధులను కేంద్రం నుండి తీసుకువచ్చి ఇక్కడ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ స్వతంత్ర అభ్యర్థి రామకృష్ణ, మాజీ బోర్డు మెంబర్లు, స్థానిక బిజెపి కార్యకర్త లు అభిమానులు,పాల్గొన్నారు



# కాట సుధా ప్రచారానికి ప్రజలు ఫిదా

మొదటిపేజీ తరువాయి

పక్షాన నిలబడి పోరాడే తన భర్తకు దీవించి, ఎన్నికల్లో అవకాశం ఇవ్వాల ని విజ్ఞప్తి చేశారు.తనదైన శైలిలో కాట సుధా ఓటడిగే తీరు, పతి విజయం కోసం సతీమణి చేస్తున్న ప్రచారంపై ప్రజలు ఫిదా అయ్యారు. ప్రత్యేకించి మహిళలు ఆకర్షి తులవుతున్నారు. వారి సతీమణి సంగారె డ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు. ఈ కా ర్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యద ర్శి బోయినీ ప్రసాద్, టీజేఎస్ నాయకులు తుల్జా రెడ్డి, సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్ర టరీ చిన్న ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, డీసీసీ కార్యదర్శి సామయ్య, సాయి ముదిరాజ్, పాష, ఆసిఫ్, అక్బర్, షమీ, సలీం, మున్నా, ఉమర్, కాశీఫ్, తద తరులు పాల్గొన్నారు.





# ఇంటింటికి ప్రచారంలో దూసుకుపోతున్న బండి లకుమాదేవి

### కూకట్ పల్లి లో భర్త గెలుపుకోసం ఆరాటం

**కూకట్ పల్లి ,విశాలభారతి:**

కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ గెలుపు కోసం సతీమణి బండి లకుమాదేవి నడుం బిగించింది. ఇంటింటికి ప్రచారం చేస్తూ ఓటర్లను చైతన్య పరుస్తోంది. అధికార బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, సంక్షేమ పథకాలు కార్యకర్తలకు ఇచ్చిన తీరును వివరిస్తూ ప్రచారం లో దూసుకుపోతుంది. కూకట్పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో ఉత్సా హంగా ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. స్థానిక మల్లికార్జున కాలనీ మసీదు బస్తీ, పాతబస్తీ బడగూడా బస్తీలలో పార్టీ కార్యకర్తలతో పాదయాత్ర చేశారు. లకుమాదేవిని ఆత్మీయంగా పలకరిస్తూ స్థానిక మహిళలు ఆడపడుచుల నుదుట బొట్టు పెడుతూ తమ మద్దతు తెలిపారు. అలాగే అపార్ట్మెంట్ల వాసులు స్వయంగా కిందకి దిగి లకుమాదే విని ఆత్మీయంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా లకుమాదే వి వారితో ముచ్చటిస్తూ రెండుసార్లు తెరాస పార్టీకి అవకాశం ఇచ్చారు ఈసారి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం



ఇస్తే బండి రమేష్ గారి సేవాతత్వం ఏమిటో అందరికి అర్థం అవుతుందని ఓటర్లను అభ్యర్థించారు కాగా ఈ పాదయాత్రలో భాగంగా లకుమాదేవి బోయిన్పల్లి లోని శ్రీ సాయి ఎంక్లేవ్ లో నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరి మల్లికార్జున యాదవ్ మహేంద్ర యాదవ్ అరుణ లతా యాదవ్ మనీష్ యాదవ్ అన్సర్ అమిత్ ఇమ్రాన్ అశోక్ ఓమర్ తదితరులు పాల్గొన్నారు



## హోరెత్తుతున్న నీలం మధు ప్రచారం

**పటాన్ చెరు-విశాలభారతి**

పటాన్ చెరు నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రచారం హోరెత్తుతోంది. నీలిరంగు జెండాలను పట్టుకొని నీలం మధు ముదిరాజ్ గెలుపు కోసం ఆయన అనుచరులు బిఎస్పి కార్యకర్తలు గల్లి గల్లి తిరిగి ప్రచారం చేస్తున్నారు. వివిధ పార్టీల నుండి చేరికలతో నియోజకవర్గంలో నీలం మధు నాయకత్వంలో బీఎస్పీ బలపడుతోంది. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తెల్లపూర్ గ్రామం, అంబేద్కర్ కాలనీ, కొమరం భీం కాలనీ, ఇందిరా నగర్ కాలనీ, కొల్లూరు గ్రామంలో నీలం మధు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మళ్ళీ గెలిస్తే ఒక కుటుంబం గెలిచినట్లని, అదే తనను గెలిపిస్తే ప్రజలంతా ఎమ్మెల్యేలుగా గెలిచినట్లేనని అన్నారు. ఎన్నికల సమయంలో కుల సంఘాల పేరుతో, ఆలయాల నిర్మాణం పేరుతో మనల్ని మభ్యపెట్టడానికి వస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తొమ్మిదేండ్ల పాలనలో ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ ప్రజలకు ఎమ్మెల్యే చేసింది శూన్యమన్నారు. మున్సిపాలిటీలో పేరుతో అడ్డగోలుగా ఇంటి పన్ను పెంచి సామాన్య ప్రజలకు జేబులకు చిల్లులు పెడుతున్నారని విమర్శలు గుప్పించారు. ఇప్పటికే తెల్లాపూర్ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూములను బడా సంస్థలకు కట్టబెట్టి ఇక్కడి ప్రజలకు పాలకులు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపణలు గుప్పించారు. ప్రస్తుత అధికార పార్టీ మళ్లీ గెలిస్తే మిగిలిన 200 ఎకరాలను సైతం అప్పనంగా తమ అనునాయులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తెల్లాపూర్ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒక్కసారి మీ కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బీఎస్పీ పార్టీని బలపరిచి ఏనుగు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**బీఆర్ఎస్ నుంచి బీఎస్పీలోకి కొడకంచి మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్..**

ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఎస్పి పార్టీ నుంచి బరిలో ఉన్న నీలం మధు ముదిరాజ్ కి సబ్బండ బహుజన వర్గాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా పెద్ద ఎత్తున నాయకులు, యువత బహుజన సమాజ్ పార్టీలో చేరుతున్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. జిన్నారం మండలం కొడకంచి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నీలం మధు సమక్షంలో బీఎస్పీ కండువా కప్పుకున్నారు. రాళ్లకత్వకు చెందిన 20 మంది యువకులతో పాటు అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మంజీరా నగర్ కు చెందిన 30 మంది యువకులు నీలం మధుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బీఎస్పీ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారందరికీ నీలం మధు బీఎస్పీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.





## అభివృద్ధి చేసే నాయకుడిని
# నమ్మండి ఆశీర్వదించండి

**శేరిలింగంపల్లి - విశాల భారతి**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎనక్లేవ్ కాలనీ,నీలిమ గ్రీన్స్ కాలనీ, రాధ మాధవ్ అపార్ట్మెంట్స్ లలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రగతి ఎనక్లేవ్ కాలనీ,నీలిమ గ్రీన్స్ కాలనీ,రాధ మాధవ్ అపార్ట్మెంట్స్ లోని ప్రజలను కోరారు. మియాపూర్ డివిజన్ పరిదిలోని శ్రీరంగ పురం, దత్తసాయి కాలనీ, శ్రీ సత్యలక్ష్మి నగర్ కాలనీలలో గురువారం ఇంటింటి ప్రచారంలో ప్రజలనుంచి మంచి స్పందన ఉందని,మళ్లీ గాంధీకే మా మద్దతు అంటూ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చే మంగళ హారతులు పడుతున్నారన్నారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలో సుమారు, రూ.100.కోట్లకు పైగా నిధులు వెచ్చించి డివిజన్ లోని అన్ని కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు,తాగు నీరు, డ్రైనేజీలు,వరద కాలువలు, పార్కులు వంటి ఎన్నో మౌలిక వసతులను కల్పించారని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం లభించిందన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవ చేసే సమర్థత కలిగిన నాయకుడని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడే గాంధీ కే, మరోమారు ఓటు వేసి గెలిపించి ఓటుతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయభిలాషులు, అభిమానులు ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి కెసీఆర్‌నే

**బిఆర్ఎస్ పార్టీ మండల ఈశ్వరయ్య**

**అభివృద్ధి కొరకు మంత్రి మల్లారెడ్డికి ఓటు వేయాలి - మండల రవి**



**మేడ్చల్, విశాలభారతి:**

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ ఆత్వెలిలో బిఆరెఎస్ 2వ వార్డు అధ్యక్షుడు మండల ఈశ్వరయ్య బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మండల రవికుమార్ ఆధ్వర్యంలో రెండవ వార్డ్ లో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా షే ఇన్ కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు మంత్రి మల్లారెడ్డి సొంత నిధులతో చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రేపిక్, నా రెడ్డి జ్యోతి, శిల్ప కృష్ణ, అక్తర్, ట్రెసరర్, నా రెడ్డి జీవన్ రెడ్డి, కోఆర్డినేటర్ మండల కేశవ్, మాజీ వార్డు సభ్యులు గోగికర్ హరి, అబేద్ ఖాన్, అమన్, దిలీప్, కృష్ణ, రాహుల్, కృష్ణ రెడ్డి, సురేఖ, రాధిక, మేఘన, రేఖ, రవళి, రాధిక, సరిత, భార్గవి,రేఖ తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ నుండి తొలగించారని
# కుటుంబం ఆత్మహత్య

**సికింద్రాబాద్, విశాలభారతి:**

బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని గంగపుత్ర కాలనీలో ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకున్న ఘటన వారసిగూడా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం..చిత్రకళ అనే మహిళ భర్త కొప్పుల సాయి కృష్ణ, కూతురు తేజస్విని (4) తో కలిసి ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నారు. కర్నూలు జిల్లా, లక్ష్మీపురం గ్రామానికి చెందిన చిత్రకళ కుటుంబం ముషీరాబాద్ , గంగపుత్ర కాలనీలో నివాసం ఉంటున్నారు. తన చావుకు బిర్లా సైన్స్ సెంటర్ లో పనిచేస్తున్న శ్యామ్ కొఠారి , గీతా రావు కారణం అంటూ గోడపై సూసైడ్ నోట్ రాసుకొని ఆత్మ హత్య చేసుకున్నారు. తాను బిర్లా సైన్స్ సెంటర్లో పనిచేస్తున్నప్పుడు తప్పుడు ఆరోపణలు చేసి జాబ్ నుండి తొలగించారని నోట్ లో పేర్కొంది. అపాయింట్ మెంట్ లెటర్, పే స్లీప్ అడిగిన పట్టించుకోలేదని, వాళ్ళు చేస్తున్న ఫ్రాడ్ ను నిలదీసినందుకు తనను ఉంద్యోగం నుండి తొలగించారని, ఈ విషయాన్ని మంత్రి కేటీఆర్ కు ఎన్నో సార్లు ట్వీట్ చేసిన పట్టించుకోలేదని గోడపై రాసి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని , పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# ఘనంగా అయ్యప్ప పడిపూజ

**పటాన్ చెరు-విశాలభారతి**

అమీన్ పూర్ మండలం పటేల్ గూడా గ్రామం గీతా హోమ్స్ కాలనీలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పేరు స్వామి సత్యనారాయణ ఆధ్వర్యంలో గురుస్వాములు చంద్రయ్య, ఉమామహేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఈ మహా పడిపూజ జరిగింది. ఈ పడిపూజ కార్యక్రమంలో ముత్తంగి నర్సింగరావు ఆధ్వర్యంలో అయ్యప్ప గీతాలాపన భక్తులను మైమరిపింపజేసింది. ఈ సందర్భంగా గురు స్వామి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మాల ధారణ చేసిన ప్రతి ఒక్కరు 41 రోజుల దీక్షను పక్కాగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధారణ చేసిన వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నగర్ బస్తీ దవాఖానాలో
# వైద్యులు లేక ఖాళీగా ఉన్న సీటు

**మేడిపల్లి,విశాలభారతి:**

అసలె చలికాలం ..అపై విషజ్వరాలతో ప్రజలు బెంబెలెత్తు తుంటె నిమ్మకునీరెట్ట నట్టు వ్యవహరిస్తున్నారు వైద్య అధికారులు, మేడ్చెల్ జిల్లా మేడిపల్లి భగత్ సింగ్ నగర్ బస్తి దవాఖానా లో విధులు నిర్వహించె వైద్యురాలు రాజీనామా చేయడంతో గత 15 రోజులుగా వైద్యులు లేక ఇక్కడ రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ధవాఖానా ప్రాంతంలో స్లమ్ ఎరియాలు ఉండడంతో ఎంతో మంది నిరు పేదలు రోగాలతో ఇబ్బందులు పడుతున్నారు. కూత వేటు దూరంలోనె బస్తీ దవాఖానా ఉందని వచ్చె సరికి వైద్యులు లేరని వార్డు బాయి చెప్పడంతో నిరుత్సాహంతో ప్రయివేటు ఆసుపత్రులకు వెల్లె స్తోమత లేక కాలం గడుపుతున్నారు. ఇక్కడ పనిచెసె నర్సు కూడా అనారోగ్యం తో విదులకు రావడంలేదు. దీంతో రక్త పరిక్షలకు వచ్చే షుగర్ వ్యాది గ్రస్తులు ,



జ్వరాలభారిని పడిన వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ వార్డు బాయ్ నే 15 రోజుల నుండి చిన్న చిన్న ఇబ్బందులతో వస్తున్న వారికి మాత్రలు అందిస్తున్నాడు. ఇక్కడ వైద్య ఆధికారుల నిర్లక్షం కొట్టోచ్చినట్లు కనిపిస్తుంది.. ఇక్కడి వైద్యురాలుకు పీజీ సీటు రావడంతో పై చదువులు కోసం గత నెలలో రాజీనామ చేసిందని . వైద్యురాలు రాజీనామ చేస్తుందని ఎప్పటి నుండో అక్కడి సిబ్బందికి, వైద్య అధికారులుకు, జిల్లా కార్యాలయం సిబ్బందిలో కోందరికి ముందె తెలుసు, కాని ముందు జాగ్రత్తగా వెరె వైద్యులను నియమించడంలో విఫలమయ్యారు, ఎన్నికల సమరం అయ్యే వరకు ఇక్కడ రోగుల పరిస్తితి అయోమయమేనేమో... ఇప్పటి కైన జిల్లా వైద్యఅధికారి ఇక్కడ వైద్యులను ,ఓక నర్సుని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు, దీనిపై జిల్లా కలెక్టర్ కూడ స్పందిచి నిర్లక్షానికి కారణమైన అధికరులపై చర్యలు తీసుకోవాలని ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ముస్లింల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తాం

**మరో అవకాశం కల్పించండి మైనార్టీల అభివృద్ధి కొరకు కృషి చేస్తాం**

**హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు**

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

మైనారిటీల అభివృద్ధి కోసం మైనార్టీల సంక్షేమం కోసం కృషిచేసిన ఏకైక పార్టీ భారత రాష్ట్ర సమితి అని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హైదర్ నగర్ డివిజన్ లోనీ హైదర్ నగర్ గ్రామంలో స్థానిక మసీద్ రోడ్డు నుంచి ఎన్నికల ప్రచారాన్ని కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్ర అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత ఇస్తూ వారి అభ్యున్నతికి తోడ్పడే ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చి వారి అభివృద్ధి కోసం కృషి చేసిందన్నారు.ముఖ్యంగా ముస్లిం మైనారిటీలకు షాదీ ముబారక్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, ఇమాములకు గౌరవ వేతనంతో పాటు మౌజములకు కూడా వేతనాలు



ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ దేనన్నారు. స్థానిక ముస్లింల కోసం హైదర్ నగర్ లో స్మశాన వాటికకు స్థలం కేటాయించి అందులో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేశామని తెలిపారు. రానున్న కాలంలో మైనార్టీల కోసం ప్రత్యేక షాదీ ఖానాలను కూడా త్వరలో నిర్మిస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు నక్క శ్రీనివాస్, మురుగన్,నరేందర్ రెడ్డి, షరీఫ్,ఖదీర్,అష్రాఫ్ బీన్ హది, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ తీరు బాధాకరం

## ఓయూ జేఏసీ చైర్మెన్ మందల భాస్కర్

**సికింద్రాబాద్, విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందని ఓయూ జేఏసీ చైర్మన్ మందల భాస్కర్ అన్నారు.శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరును చూస్తుంటే సిగ్గేస్తుందన్నాడు. తెలంగాణ ఉద్యమం కోసం 1969 లో విద్యార్థులు కొట్లాడితే 369 మంది విద్యార్థులు బలైన్లు. మలిదశ ఉద్యమ పోరాటం వరకు 2009లో దాదాపుగా 1200 మంది అమరులైనారు.ప్రజా ఉద్యమాలు, లాఠీ దెబ్బలు, భాష్పవాయు ప్రయోగాలు, తెలంగాణ లో ఉన్న అన్ని యూనివర్సిటిల విద్యార్థుల పైన కేసులు, జైలు జీవితాలు, ఎంతో మంది ఉద్యమకారుల అవయవాలు దెబ్బతింటే అప్పటికేంద్ర హోం శాఖ మాత్యులు పి. చిదంబరం 2009 డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభిస్తున్నాము అని చెప్పడం ద్వారా ఎంతోమందికి సంతోషం అనిపించింది. కానీ సీమాంధ్రుల ఉద్యమం ద్వారా ఇచ్చినటువంటి ప్రకటను వెనుక తీసుకోవడం ద్వారానే ఇంతమంది ఉద్యమకారులు, విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం కోసం బలైపోయినారు. అమరవీరుల కన్న తల్లుల కడుపుకోతను మిగిల్చిన మీరు ఇన్ని సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఎలక్షన్ల పేరు మీద ఆరోజు మేము చేసింది తప్పు అని ప్రకటన చేయడం చాలా విడ్డూరం.దీనిని తెలంగాణ ప్రజానీకం గమనిస్తుంది. కావున ఎట్టి పరిస్థితుల్లో కూడా కేంద్రంలో ఉన్నటువంటి జాతీయ పార్టీలకు తెలంగాణ ప్రాంతంలో అడ్రస్ లేకుండా చేయడమే మా లక్ష్యం అని, చిదంబరాలు, మన్మోహన్ సింగ్ లు, సోనియాగాంధీలాంటి వాళ్ళు ఎంతమంది వచ్చిన, అభివృద్ధి సంక్షేమ పథకాలతోటి, విద్యా, వైద్య రంగాలలో అనేక సదుపాయాలు కల్పించేటువంటి పార్టీ బిఆర్ఎస్ అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు ఆలోచన చేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

---

# ఎన్నికల కమిషనర్ తీరు హర్షణీయం

**శ్రీరాం శివకుమార్**

**సికింద్రాబాద్, విశాలభారతి:**



ఎలక్షన్ల నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ స్థలములలో మెట్రో పిల్లర్లకు మరియు బస్ షెల్టర్లకు తాము చేసుకుంటున్నా ప్రచారాలు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు విరుద్ధమని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఫిర్యాదు మేరకు ఎన్నికల కమిషన్ స్పందించే 24 గంటల్లో తొలగించాలని తీసుకున్న నిర్ణయానికి టీజేఏసీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చైర్మన్ హైదరాబాద్ జిల్లా టీజేఏసీ మరియు కోఆర్డినేటర్ శ్రీరాం శివకుమార్ అన్నారు.

# కెసిఆర్ కుటుంబ పాలనకు చెరమగీతం పాడాలి

## ఆర్టీసీని విలీనం పేరుతో ఆర్టీసీ భూములని అమ్మేసేందుకు కుట్ర ● బండి రమేష్

**కూకట్ పల్లి,విశాలభారతి:**



కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ లో సిండికేట్ బ్యాంక్ కాలనీ యాదవ్ బస్తి, కుమ్మరి బస్తీ, పాతబస్తీ, మల్లికార్జున కాలనీ, బడగూడ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టేముక్కల వెంకటేశ్వరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంలో కాలనీవాసులు వారి వారి సమస్యలు తెలిపినారు అలాగే వృద్ధులకు,వికలాంగులకు పెన్షన్స్ రాలేదని, డ్రైనేజ్ వ్యవస్థ, సరిగ్గా లేదని, త్రాగు నీటి లైన్ లో డ్రైనేజీ వాటర్ కలుస్తున్న పట్టించుకునే నాథుడు లేడని తెలిపారు. అంతే కాకుండా అప్పులు చేసి పిల్లలను చదివించుకుంటానము అయినా ఈ బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు .ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ ఈ తెలంగాణలో కుటుంబ పాలన గడీల పాలన చేస్తున్న కేసీఆర్ మనకు ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టం చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నట్టు మన అవసరాలను అడ్డుపెట్టుకొని పిల్లల జీవితాలను తాకట్టు పెట్టి కమిషన్లకు కక్కృతి పడి నాణ్యతలేని ప్రాజెక్టులను నిర్మాణం చేసి దోచుకున్నారు. అంతేకాకుండా ఆర్టీసీ భూములపై కన్ను వేసి అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నాడు ఆర్టీసీ నీ ప్రభుత్వంలో విలీనం అంటూ ఆర్టీసీ భూములను అమ్మేయాలని బి ఆర్ఎస్ ప్రభుత్వం పన్నాగాలు చేస్తుంది ఈ సార్వత్రిక ఎన్నికల్లో మనకు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కెసిఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడని రాహుల్ గాంధీ పాదయాత్రలో తెలుసుకొని తెలంగాణ ప్రజలను కెసిఆర్ నుండి విముక్తి కల్పించి తెలంగాణ ప్రజలను కాపాడాలని ఉద్దేశంతో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసింది ఇందులో మహిళలకు పెద్ద పీఠ వేసింది యువత , విద్యార్థులకు ఉద్యోగులకు రైతులకు కౌలు రైతులకు ఎంతో మేలు కల్పించే విధంగా ఉన్నాయి అని అన్నారు.విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటర్ ఫ్రీగా ఇస్తుంది, పై చదువులకు 5లక్షల వరకు యూవ వికాస్ కార్డు వస్తుంది అని భరోసా ఇచ్చారు, గత కాంగ్రెస్ పాలనాలో మీకు ఇచ్చిన 25000 వేల ఎకరాలు భూమి పట్టలు మీయి మీకు అందిస్తాము, కాళేశ్వరం ప్రాజెక్టు పై సిట్టింగ్ జడ్జి తో విచారణ చేపట్టి కేసీఆర్ ను జైలుకు పంపడం ఖాయం అని అన్నారు అట్టొ డ్రైవర్ల కు ప్రతి సంవత్సరం 12000/ ఇవ్వబడును కాబట్టి ప్రజలారా మీరు ఒక్క సారీ అలోచించి ఓటు వేయండి దొంగ హామీల కేసిర్ కావాలా, gst పేరు చెప్పి దోసుకుంటున్న బీజేపీ కావాలా మీ కష్టం సుఖాలను అర్ధం చేసుకోని ఆరు గ్యారంటీ ల పథకాలు ఇచ్చిన కాంగ్రెస్ కావాలా నిర్ణయం చేసుకొండి పెద్ద మనస్సు చేసుకొని హస్తం గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ను గెలిపించాలని కోరారు.బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడా లో అయ్యప్ప స్వామీ ఆలయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టేముక్కల వెంకటేశ్వరావు ఆలయ కమిటీ చెర్మన్ కృష్ణా,అధ్యక్షులు మల్లికార్జున యాదవ్ మహిళా నాయకురాలు విజయ లక్ష్మి, అరుణ రెడ్డి, భగవంతరెడ్డి, అశోక్, షాషు, అత్తర్ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి పూడూర్

**బీఆర్ఎస్ గ్రామవార్డు సభ్యులు మల్లెల జ్యోతి కృష్ణ**

**కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వార్డు సభ్యులు**

**మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**మేడ్చల్, విశాలభారతి:**

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ వార్డు సభ్యులు మల్లెల జ్యోతి కృష్ణ శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రొండా మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మల్లెల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం భూకబ్జాలు రాజకీయ ఆదిపత్యం కోసం పోరాటాలు చేస్తున్నారని ప్రజా సేవ చేయడానికి వచ్చిన నాకు పార్టీలో తగిన ప్రాధాన్యత వార్డు అభివృద్ధికి సహకరించకుండా వ్యవహరిస్తున్నందున ఏ పార్టీలో తగిన గుర్తింపు దక్కుతుందో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఆ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రొండా మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గ్రామాలను దోచుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ ఉందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించడానికి తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వారిని పక్కన పెట్టి భూకబ్జాదారులను పార్టీ పోషించడం సిగ్గుచేటుని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.



## బీజేపీలో చేరిన తెలంగాణ జన సమితి నాయకులు

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:**

కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో టీజేఎస్ కుత్బుల్లాపూర్ యూత్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది టీజేఎస్ నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలం గౌడ్ తోనే సాధ్యమని భావించి, చింతల్ డివిజన్ రోడా మేస్త్రి నగర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు బిజెపిలో చేరారు.టీజేఎస్ నుంచి బిజెపిలో చేరిన వారిలో కుత్బుల్లాపూర్ టీజేఎస్ వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్,మణి, టీజెఎస్ నాయకులు ఆనంద్, రవి, కృష్ణ, గోపాల్, నరేందర్, ఆకాష్, కుమార్, ఆనంద్, అరుణ్, రమణ, శ్రీధర్, తేజ పాల్గొన్నారు.

# పథకాల అమలులోనూ సుధీర్‌రెడ్డి స్కాములే..

- ప్రజల సొమ్మును అత్తమామలకు పంచిన ఘనుడు
- భూములు, చెరువులతో పాటు పథకాలనూ వదలలే..
- ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపణ

**ఎల్బీనగర్, విశాల భారతి:**

ప్రభుత్వ భూములు, చెరువులే కాకుండా ప్రభుత్వ పథకాల అమలులోనూ స్కాములు చేసిన ఘనత ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిదని ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం చంపాపేట, గడ్డిఅన్నారం, చైతన్యపురి, నాగోల్ డివిజన్లలో కార్పొరేటర్లు వంగా మధుసూదన్‌రెడ్డి, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, రంగ నర్సింహ్మా గుప్త, చింతల అరుణ సురేందర్‌యాదవ్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి నేటి వరకు రేషన్ కార్డులు ఇవ్వలేని కేసీఆర్ ప్రభుత్వ పథకాలను ఏవిధంగా అమలు చేస్తాడన్నారు. కేసీఆర్‌కు తమ కుటుంబం ఆస్తులు పెంచుకోవడంపై ఉన్న శ్రద్ధ, పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడంపై లేదని ధ్వజమెత్తారు. ప్రతీ పథకానికి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారని, కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల ఎంతో మంది నిరుపేదలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేక పోతున్నారన్నారు. ఓ వైపు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా.. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులు ఉన్నవారే అర్హులని పేర్కొనడంలో కేసీఆర్ కుటిల నీతి ఉందన్నారు. దళితబంధు, బీసీబంధు పథకాలను ఎంతమందికి ఇచ్చారో, ఎవరెవరికి ఇచ్చారో చూస్తేనే కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిల మోసపూరిత వైఖరి అర్థమవుతోందన్నారు. సుధీర్‌రెడ్డి ఓవైపు తాను భూకబ్జాలు చేస్తూ, కబ్జాలకు తన అనుచరులను ప్రోత్సహిస్తూ భూబకాసురుడిగా మారాడన్నారు. చేయని పనులను చేసినట్లుగా భారీ ఫ్లెక్సీలతో, యానిమేషన్ చిత్రాలో పబ్లిసిటీ చేసుకునే సుధీర్‌రెడ్డి, తన అత్తమామలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన విషయాన్ని ప్రజల ముందు ఎందుకు ఉంచలేదని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన కావాలన్నా, ఎల్‌బీనగర్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అరాచకాలు పోవాలన్నా బీజేపీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌ను నమ్మితే కరెంటు తీగలపై ఉయ్యాల ఊగినట్టేనన్నారు. బీజేపీని గెలిపిస్తే నిజమైన అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు.



**సుధీర్‌రెడ్డి అరాచకాలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి : వంగా మధుసూదన్‌రెడ్డి**

చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ..ఎన్నో ఏళ్ల నుంచి ఎలాంటి పదవి లేకున్నా అనునిత్యం ప్రజాసేవలో ఉన్న సామ రంగారెడ్డిని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత చంపాపేట డివిజన్ ప్రజలపై ఉందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు పేదలు దరఖాస్తు చేసుకుంటే రూ.20 వేలు, రూ.30 వేలు ఇప్పించే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన అత్తమామలకు మాత్రం రూ.19 లక్షలు ఇప్పించుకున్నాడన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేసిన అవినీతి ఇది ఒక మచ్చుతునక మాత్రమే అన్నారు. సుధీర్‌రెడ్డి అవినీతి బాగోతాలు కోకొల్లలు అని అన్నారు. సుధీర్‌రెడ్డి అరాచకాలకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి బీజేపీని గెలిపించాలని మధుసూదన్‌రెడ్డి కోరారు.



## బీజేపీలో భారీగా చేరికలు..

**బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డికి ఎన్నికల ప్రచారంలో ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. యువత, మహిళలు భారీ సంఖ్యలో బీజేపీలో చేరుతున్నారు. వివిధ మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు సామ రంగారెడ్డికి మద్దతు ప్రకటించాయి. ప్రతీ డివిజన్‌లో, ప్రతీ కాలనీలో బీజేపీ, అనుబంధ సంఘాల శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి.**



## ఎమ్మెల్యేను ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన బాలు

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 127 డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు విజయ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బాలు నేత పుట్టినరోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ శంబిపూర్ రాజు మరియు ఎమ్మెల్యే వివేకానంద్ ఇద్దరిని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయాల్లో కలిసి వారి ఆశీర్వాదం పొందారు. బాలు నేతకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ బాలుకి శాలువాతో సత్కరించి  జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





### కంటోన్మెంట్ లో డబ్బులు ఇస్తేనే

# డబుల్ బెడ్ రూమ్

**బీఆర్ఎస్ అభ్యర్థి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపణలు**

**కుంబకోణంను బయటపెట్టిన చేసిన బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్**

**సికింద్రాబాద్,విశాలభారతి:**

కంటోన్మెంట్ నియోజకవర్గం లో డబల్ బెడ్ రూమ్ పంపిణి లో భారీ కుంభకోణం వెలుగు చూసింది. ఇండ్లు ఇప్పిస్తానంటూ బీఆర్ఎస్ అభ్యర్థి ముడుపులు తీసుకుందని ఆరోపించిన బీజేపీ అభ్యర్థి శ్రీ గణేష్ ఆరోపనలు చేశారు..లబ్దిదారులకు ఇండ్లు ఇవ్వలేదు,వారి నుంచి తీసుకున్న డబ్బులను తిరిగి చెల్లించలేదని ఆయన వివరించారు.బాధితులకు న్యాయం చేయాలని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరగకూడదని ఆయన వివరించారు.డబ్బులు తీసుకున్న వారికీ న్యాయం చేస్తారని ఇన్నాళ్లు మేం సహనంతో ఉన్నాం,కానీ ఇప్పటి వరకు వారికీ ఇండ్లు ఇవ్వలేదు, పైగా వారి నుంచి పెద్ద మొత్తం లో కోట్ల రూపాయలు తీసుకొని చేతులు ముడుచుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జోక్యం చేసుకోవాలని కోరారు. బాధితులకు,నష్టపోయిన వారికి డబ్బులు తిరిగి మనీ ఇప్పించాలని,డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని డబ్బులు వసూల్ చేసిన వారిపైన న్యాయ పరంగాచర్యలు తీసుకుని చట్టపరంగా శిక్షించాలి,డిమాండ్ చేశారు. ఇక నిజమైన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని ఆర్డిఓకి విజ్ఞప్తి చేస్తున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టు లో కెసిఆర్ కమిషన్లు తీసుకుంటే ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి కమిషన్లకు ఆశపడి లబ్ది దారులకు కాకుండా ఇతరులకు డబుల్ బెడ్ రూమ్ లు వచ్చేలా ప్రేరేపించారాని మండిపడ్డారు.






## ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధే సీఎం కెసిఆర్ లక్ష్యం

**ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద**

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ ఎంజెఎస్ గార్డెన్స్ తెలంగాణ ఎరుకల సంఘం గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎరుకల ఆత్మగౌరవ సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద హాజరవగా ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా



సీఎం కేసిఆర్ పాలనా కొనసాగించారని, వారి పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక ప్రగతి సాగిస్తున్నారన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా ఎరుకల కులస్థుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పధకాలు ప్రారంభిచనున్నామన్నారు. ఎరుకల అభివృద్ధి కోసం 60 కోట్ల నిధులతో ప్రవేశపెట్టనున్న సంక్షేమ పధకాలను ముచ్చటగా మూడవ సారి ఏర్పడే ప్రభుత్వంలో ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) రాష్ట్ర అధ్యక్షులు కూతాడి రాములు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాస్తపురం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బిజిలి ఎల్లేష్, సంఘ సభ్యులు కూతాడి రవి కుమార్, కేసారం మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్ఎంటి పోచయ్య, కేసరం నాగులు, అంగిడి నారాయణ, కూతాడి విశ్వనాధ్, మహిళా అధ్యక్షురాలు కూరాకుల శ్యామల, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న గోపాల్ రెడ్డి

**మేడ్చల్ ,విశాలభారతి:**

మేడ్చల్ మండల పరిధిలో గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజబోల్లారం, ఘనపూర్ మరియు అక్బర్జపెట్ గ్రామాలలో గడప గడపకు ప్రచారం నిర్వహించడం జరిగిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో చామ కూర గోపాల్ రెడ్డి పాల్గొని కేసిఆర్ చేస్తున అభివృద్ధి పనులు మరియు మంత్రి మల్లారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి మల్లారెడ్డిని బారి మెజారిటతో గెలిపించాలని ప్రజలని కోరడం జరిగిందని అన్నారు.  ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, గ్రామ అద్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉప సర్పంచ్ నారాయణ గౌడ్, మోహన్ బాబు, రవి నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ, మాజీ ఉప సర్పంచ్ పాండు, వార్డు సభ్యులు వెంకటేష్ గౌడ్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ , నాయకులు మల్లేష్ పిల్లి లక్ష్మినారాయణ, గుంటీ రమేష్, బాలగిరీ వెంకటేష్, దుడ్డు బిక్షపతి, వెంకటేష్, కురాకుల శ్రీకాంత్, మేకల  అనిల్ , యూత్ ప్రెసిడెంట్ నరేశ్ ,నాగరాజు, శ్రీనివాస్, దుడ్డు నవీన్, రాఫిక్ పాల్గొన్నారు.





## ఆరు సార్లు కరోనా వచ్చినా

# అధైర్యపడలే..

- ప్రాణాలకు తెగించి ఎల్బీనగర్‌ప్రజలకు సేవ చేసినా..
- ఏ గల్లీ ఎక్కడుందో తెలియనోళ్లు ఎమ్మెల్యేలవుతరంట!
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- కొత్త నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని పిలుపు

**ఎల్బీనగర్, విశాల భారతి :**

కరోనా సంక్షోభంలో నాకు ఆరు సార్లు కరోనా వచ్చినా.. ప్రాణాలకు తెగించి ఎల్బీనగర్ ప్రజలకే సేవ చేశాను' అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గంలోని కొత్తపేట, హయత్ నగర్‌డివిజన్ల పరిధిలో ఆయా కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల వాసులు సుధీర్‌రెడ్డి కి అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లు, పూల వర్షం, గజమాలలతో సన్మానిస్తూ మహిళలు మంగళ హారతులు పట్టారు. వారు మాట్లాడుతూ సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. జైన్‌మందిర్, స్నేహపురి కాలనీలలో సుధీర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌అభ్యర్థి మధుయాష్కీ ఎప్పుడు ఏ నియోజకవర్గంలో తిరిగారో చెప్పాలని, కనీసం ఏ కాలనీ ఎక్కడ ఉందో కూడా తెలియని నాయకులు అభివృద్ధి చేస్తామని ముందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రాంతం మీద అవగాహన లేని వ్యక్తి ఏమి అభివృద్ధి చేస్తాడని ప్రశ్నించారు. మరోసారి గెలిపించి ఆశీర్వదిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దయానంద్ గుప్తా, సీనియర్ నాయకులు లింగాల నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**హయత్‌నగర్‌డివిజన్‌లో..**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీలో స్థానిక సీమాంధ్రవాసుల ఆత్మీయ సమ్మేళనం నరహరిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షన రాజప్పనగర్ కాలనీ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీమాంధ్ర వాసులకు రక్షణ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండదండగా ఉంటుందన్నారు. ఏ ఒక్కరినీ ఇబ్బందులు పెట్టకుండా వారి బాగోగులు చూసుకుంటామన్నారు. గతంలో సంక్రాంతి పండుగలకు పోయినప్పుడు క్షేమంగా వెళ్లి లాభంగా రండి అని మంచినీరు మరియు పూలు ఇచ్చి సాగనంపామన్నారు. ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇంచార్జి రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్‌కు రుణపడి ఉంది

- పార్టీ విధేయుడి గా పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా
- ఎల్బీనగర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్



**ఎల్బీనగర్, విశాల భారతి:**

'కాంగ్రెస్ పార్టీకి ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి పార్టీ రుణపడి ఉంది. తల్లి లాంటి పార్టీని మోసం చేసి అక్రమ ఆస్తులు కాపాడుకునేందుకు సుధీర్ రెడ్డి పార్టీ మారారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడంతో పాటు ఫిరాయింపుదారుడికి బుద్ధి చెప్పే బాధ్యత హైకమాండ్‌నాపై ఉంచింది' అని పీసీసీ ఎలక్షన్‌క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా లింగాల కిషోర్ ఆధ్వర్యంలో శివగంగ కాలనీ, శ్రీనివాస కాలనీ వాసులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ ప్రజలు ఎంతో చైతన్యవంతులన్నారు. మీ ఆశీర్వాదంతో గెలిచి నియోజకవర్గానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ, ఎమ్మెల్యే ఆఫీస్‌ద్వారా మీ పిల్లల భవిష్యత్‌కు విదేశీ విద్య ద్వారా, ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాల ద్వారా సొంత ఖర్చులతో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. లోకల్ నాన్ లోకల్ అనే తేడా లేకుండా సబ్బండ వర్గాల, సంయుక్త అభివృద్ధికి కృషి చేస్తానని మధుయాష్కీ మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కర్ణాటక మంత్రి మధు బంగారప్ప హాజరయ్యారు. వీరితోపాటు వజీర్ ప్రకాశ్ గౌడ్, పుష్పలత, చిన్న గౌడ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకొస్తాం**

రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల 'అడ్వకేట్ ఫ్రెండ్లీ మీట్' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని, సమాజ నిర్మాణములో మన పాత్ర కీలకం అన్నారు. న్యాయ వాదులకు న్యాయవాద రక్షణ చట్టం తీసుకొస్తాం అని హామీ ఇచ్చారు. దాదాపు 400 మంది న్యాయవాదులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. జూనియర్ న్యాయవాదులకు 5 ఏళ్ల వరకు రూ. 5,000 ఇస్తామన్నారు. లింగోజిగూడ డివిజన్‌లో జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మార్పు కోసం మధుయాష్కీ గౌడ్ కార్యక్రమానికి డివిజన్ ప్రెసిడెంట్ మల్లారపు శ్రీనివాస్, డివిజన్లోని అన్ని కాలనీల ప్రెసిడెంట్లు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ గారు మాట్లాడుతూ ఎన్నికల ముందు సమయం లేకపోవడం వల్ల మీ అందరిని కలవలేకపోయినా, అయిపోయాక మీ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా 24 గంటలు అందుబాటులో స్థానికంగా ఉంటానని, ఒక్క అవకాశం ఇవ్వండి అని కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

**మేడ్చల్, విశాలభారతి:**



మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ వార్డు సభ్యులు మల్లెల జ్యోతి కృష్ణ శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రొండా మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మల్లెల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం భూకబ్జాలు రాజకీయ ఆధిపత్యం కోసం పోరాటాలు చేస్తున్నారని ప్రజా సేవ చేయడానికి వచ్చిన నాకు పార్టీలో తగిన ప్రాధాన్యత వార్డు అభివృద్ధికి సహకరించకుండా వ్యవహరిస్తున్నందున ఏ పార్టీలో తగిన గుర్తింపు దక్కుతుందో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఆ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రొండా మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గ్రామాలను దోచుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ ఉందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించడానికి తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వారిని పక్కన పెట్టి భూకబ్జాదారులను పార్టీ పోషించడం సిగ్గుచేటని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.